



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 267 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 3 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 267 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 3 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# కోటి మొక్కలు నాటాలి..!

## అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

- ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం
- సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతిని ధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపుని చ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాల యాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో

వివరాలు 2లో..



## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు

- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు
- తమ ఐదేళ్ల అప్పులో 44% కూటమి ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే చేసిందని ఆరోపణ
- కాగ్, ఎంఓఎస్పీఐ గణాంకాలను ఉటంకిస్తూ ఆర్థిక నిర్వహణ వైఫల్యాలపై ధ్వజం
- ఆర్థిక లోటు, రెవెన్యూ లోటు విపరీతంగా పెరిగాయని ఆందోళన

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు తన దశాబ్దాల అనుభవం, పాలనాదక్షత గురించి గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదని విమర్శించారు. తమ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పులో 44 శాతానికి సమానమైన

వివరాలు 2లో..

### మావోయిస్టులకు భారీ షాక్...


## 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం



- ఒడిశా-ఝార్ఖండ్ సరిహద్దులో భారీ సెర్చ్ ఆపరేషన్
- విజయవంతంగా ముగిసిన ఐదు రోజుల ఉమ్మడి ఆపరేషన్
- ఎలాంటి ఎదురుకాల్పులు లేకుండానే పేలుడు పదార్థాల స్వాధీనం

వివరాలు 2లో..

## కూకట్ పల్లి డ్రగ్స్ కేసులో ఆంధ్రా కానిస్టేబుల్ : పోలీసుల దాడితో పరారీ



పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ కూకట్ పల్లిలో డ్రగ్స్ దందా గుట్టు రట్టయ్యింది.. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకు న్నవారంతా

వివరాలు 2లో..

## 4వ తేదీన 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం




- ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్న విష్ణు
- టీడీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని వ్యాఖ్య
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని విమర్శ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రౌడీలు, పోలీసుల రాజ్యమే నడుస్తోందని వైసీపీ నేత మల్లాది విష్ణు అన్నారు. అమ్మకు వందనం, ఉచిత బస్సు అంటూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని... అందుకే ఈనెల 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసన

వివరాలు 2లో..

## భారత్‌లో కార్ల తయారీపై టెస్లాకు ఆసక్తి లేదు

- ఎలాన్ మస్క్ 'టెస్లా' తయారీ ప్లాన్‌పై కేంద్ర మంత్రి కుమారస్వామి కీలక వ్యాఖ్యలు
- కేవలం షోరూమ్‌ల ఏర్పాటుకే సుముఖంగా ఉందన్న కేంద్రమంత్రి
- ఈవీ తయారీ ప్రోత్సాహక పథకం చర్చల్లో టెస్లా భాగస్వామ్యం అంతంతమాత్రమేనని వెల్లడి




పెన్ పవర్ డెస్క్: ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా, భారత్‌లో కార్ల ఉత్పత్తి చేపట్టేందుకు ప్రస్తుతానికి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి స్పష్టం చేశారు. అయితే, దేశీయంగా తమ అమ్మకాల

వివరాలు 2లో..

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

- ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ముందు ఉంచనున్న రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి రాష్ట్ర అధికారుల ప్రజెంటేషన్
- తెలంగాణ అభ్యంతరాలకూ సమాధానం ఇచ్చే అవకాశం



పెన్ పవర్ డెస్క్:పోలవరం-బనకచర్ల నీటి తరలింపు ప్రాజెక్టును పట్టాలెక్కించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన

వివరాలు 2లో..

## బెయిల్ పై బయటకు రాగానే మరో కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపుతున్నారు

- జైల్లో ఉన్న నందిగం సురేశ్ ను పరామర్శించిన సజ్జల
- నందిగం సురేశ్ పై 12 కేసులు పెట్టారని మండిపాటు
- రెడ్ బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత సజ్జల రామకృ ష్ణారెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. రెడ్ బుక్ పేరుతో అధికార దుర్వినియో గానికి పోలీసు యంత్రాంగాన్ని వినియోగించుకుం టున్నారని మండిపడ్డారు. చట్టాల ప్రకారం పని చేయాల్సిన పోలీసులు

వివరాలు 2లో..

### కరోనాపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు...

## 6 వారాల్లో రిపోర్ట్ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు..




పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న సంగతి తెలిసిందే.. సోమవారం నాటికి దేశవ్యాప్తంగా 3 వేల 961 యాక్టివ్ కేసులు ఉండగా.. 28 మరణాలు నమోదైనట్లు సమాచారం. ఢిల్లీలో 294 యాక్టివ్ కేసులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్టు కరోనా వ్యాప్తిపై కీలక వ్యాఖ్యలు చేసింది. కరోనా ఇంకా ముగియలేదని... 6 వారాల్లోగా కరోనా శాంపిల్

వివరాలు 2లో..

## కవిత ఓ లేడీ డాన్... ఆమె చేయని దందా లేదు

- బీజేపీ వదిలిన బాణం కవిత అన్న మధుయాష్కీ
- మోదీ, అమిత్ షా కనుసన్నల్లో కవిత నడుస్తోందని ఆరోపణ
- కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటాయని ఆమె చేసిన ప్రకటనను ఇరు పార్టీల

వివరాలు 2లో..

## ఎవరితోనూ పొత్తు పెట్టుకోము

- అబద్ధాలు చెప్పడంలో రేవంత్ నెంబర్ వన్ అంటూ హరీశ్ విమర్శ
- ఎప్పుడు ఎన్నికలు పెట్టినా బీఆర్ఎస్ కు 100 సీట్లు వస్తాయని ధీమా
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్న హరీశ్


పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో అగ్రగామిగా నిలిస్తే, అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రస్థానంలో ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహిళలకు రూ.21 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చేసిన వ్యాఖ్యలను నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నేడు తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అనంతరం

వివరాలు 2లో..



## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

- జగన్ ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఉర్సా కంపెనీకి చట్ట ప్రకారమే భూములు కేటాయించామని వెల్లడి
- ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని లోకేశ్ సవాల్
- తప్పు అని తేలితే జగన్ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఈనో వాడండి... కాస్త రిలీఫ్ వస్తుంది అంటూ ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:విశాఖలో ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులపై వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి తప్పించుకోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదని ఆయన విమర్శించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### జగన్ లో ఛేంజ్.. ఇక ఛేజింగ్ మొదలుపెడతారా?

వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు.

**ఐదేళ్ల పాటు మర్చిపోయన...**

ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది.

**ఈసారి అధికారంలోకి వస్తే...**

అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%ా% లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

- మొదటి పేజీ తరువాయి

సమగ్ర ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. సుమారు రూ. 81 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు వివరాలను, దాని ద్వారా రైతులు మరియు ప్రజలకు చేకూరే ప్రయోజనాలను రాష్ట్ర అధికారులు వివరించనున్నారు.

గత నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రధానమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి స్వయంగా వివరించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు సహా ఇతర ఉన్నతాధికారులు నేడు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్ కి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ ప్రజెంటేషన్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు కేంద్రానికి అందించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, ప్రజలకు కలిగే లాభనష్టాలపై స్పష్టమైన చిత్రాన్ని ఇవ్వనున్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఆర్థికంగా స్వీయ సమృద్ధి సాధించేలా ఉంటుందని, ఒక స్వయం సమృద్ధ ఆర్థిక ప్రాజెక్టుగా నిలుస్తుందని కూడా వివరించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి వ్యక్తమయ్యే అవకాశం ఉన్న అభ్యంతరాలకు కూడా ఈ ప్రజెంటేషన్‌లో సమాధానాలు ఇచ్చేలా ఏపీ అధికారులు సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ సమావేశం ద్వారా ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## కవిత ఓ లేడీ డాన్... ఆమె చేయని దందా లేదు

- మొదటి పేజీ తరువాయి

నేతలు తీవ్రంగా ఖండిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. కవిత బీజేపీ వదిలిన బాణమని, ఆమె వెనుక పెద్ద వ్యూహమే ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి కవిత చేసిన సేవ ఏంటని మధుయాష్కీ సూటిగా ప్రశ్నించారు. తన అవినీతి సంపదను కాపాడుకోవడానికే కవిత 'తెలంగాణ జాగృతి' సంస్థను బలోపేతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే కవిత పనిచేస్తున్నారని, బీఆర్ఎస్‌ను బలహీనపరిచి బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ ఎత్తుగడ అని ఆయన ఆరోపించారు. "తెలంగాణ రాకముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థే జాగృతి. తెలంగాణ వచ్చాక రైతులకు సాయం చేస్తామన్నారు. ఇప్పటివరకు బీసీ, ఎస్సీలకు నయాపైసా సాయం ఎందుకు చేయలేదు?" అని మధుయాష్కీ నిలదీశారు. బీసీల గురించి మాట్లాడుతున్న కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే జాగృతి సంస్థను బీసీల చేతిలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మధుయాష్కీ గౌడ్ తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేస్తూ, కవితను 'లేడీ మాఫియా డాన్' అంటూ అభివర్ణించారు. ఆమె చేయని దందా లేదని, పాలుపంచుకోని స్కాం లేదని ఆరోపించారు. బతుకమ్మ పేరు చెప్పి కవిత బతుకు నేర్చిందని ఎద్దేవా చేశారు. కేసుల నుంచి తప్పించుకోవాలంటే కవితకు బీజేపీ అండదండలు తప్పనిసరి అని, అందుకే ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. జీఎస్టీ, దొంగ నోట్ల కుంభకోణాల్లోనూ కవితకు భాగస్వామ్యం ఉందని ఆయన బాంబు పేల్చారు. కవిత నేతృత్వంలోని జాగృతి సంస్థపై సమగ్ర విచారణ జరపాలని మధుయాష్కీ గౌడ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. జాగృతి ఒక అవినీతి సంస్థగా మారిందని ఆయన ఆరోపించారు. "రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు, స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 800 కోట్ల రూపాయలు దోచుకున్నారు. జాగృతి కోసం ఫీనిక్స్ వంటి సంస్థల నుంచి కవిత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు" అని ఆయన ఆక్షేపించారు. 'జై తెలంగాణ' అని పిడికిలి బిగించి, రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్ కుటుంబమేనని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఏ వ్యాపారం చేసి కవిత కోట్లాది రూపాయలు సంపాదించారో చెప్పాలని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

# మావోయిస్టులకు భారీ షాక్... 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం

ఒడిశా-ఝార్ఖండ్ సరిహద్దుల్లో మావోయిస్టులు భారీ విధ్వంసానికి పన్నిన కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. మావోయిస్టులు దాచిపెట్టిన సుమారు 2.5 టన్నులకు పైగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ భారీ ఆపరేషన్‌లో ఒడిశా రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), ఝార?ండ్ ఎలైట్ జాగ్వార్ ఫోర్స్, సుందర్‌గఢ్ డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డీవీఎఫ్) కు చెందిన భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ పేలుడు పదార్థాలను ఒక రాతి క్వారీకి తరలిస్తున్న సమయంలో మావోయిస్టులు వాటిని దోచుకున్నారన్న పక్కా సమాచారంతో ఈ ఉమ్మడి ప్రత్యేక ఆపరేషన్‌ను చేపట్టారు. ఈ పేలుడు పదార్థాలు మావోయిస్టుల చేతిలో ఉంటే తీవ్ర కల్లోలం సృష్టించే ప్రమాదం ఉందని భావించిన భద్రతా దళాలు, మే 28వ తేదీన ఈ సెర్చింగ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఐదు రోజుల పాటు అటవీ ప్రాంతంలో జల్లెడ పట్టిన బలగాలు, చివరకు మావోయిస్టులు రహస్యంగా నిల్వ ఉంచిన 2.5 టన్నుల పేలుడు పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి. అయితే, ఈ సెర్చింగ్ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు మావోయిస్టులు ఎవరూ తారసపడలేదు. దీనితో ఎటువంటి ఎదురుకాల్పులు జరగకుండానే ఈ ఆపరేషన్ ప్రశాంతంగా ముగిసింది. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను భారీ భద్రత నడుమ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు

- మొదటి పేజీ తరువాయి

రుణాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే తీసుకుందని ఆరోపించారు. ఈ ఏడాది కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేపట్టకుండానే ఇంత భారీగా అప్పులు చేయడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని జగన్ పేర్కొన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), జాతీయ గణాంక కార్యాలయం (ఎంఓఎస్‌పీఐ) విడుదల చేసిన గణాంకాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ గణాంకాలు ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో ఆర్థిక లోటు గతంలో 4.08 శాతం ఉండగా, అది ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిపోయిందని తెలిపారు. అదేవిధంగా, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 2.65 శాతం నుంచి ఏకంగా 3.61 శాతానికి ఎగబాకిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి వంటి ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 35.64 శాతానికి చేరడం ఆందోళనకరమని అన్నారు. లి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమీకరించిన రుణాలలో కేవలం 23.49 శాతం మాత్రమే మూలధన వ్యయం కోసం కేటాయించారని, తమ హయాంలో ఇది 33.25 శాతంగా ఉండేదని జగన్ గుర్తుచేశారు. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని జగన్ ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## కోటి మొక్కలు నాటాలి..!

- మొదటి పేజీ తరువాయి

స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## 4వ తేదీన 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకర్గంలోని వైసీపీ కార్యాలయంలో 'వెన్నుపోటు దినం' పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టీడీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని విష్ణు అన్నారు. ఆస్తిపన్ను, కరెంట్ ఛార్జీలను పెంచిందని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే గ్రామ సచివాలయాలను నిర్వీర్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని చెప్పారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు.

## భారత్‌లో కార్ల తయారీపై టెస్లాకు ఆసక్తి లేదు

- మొదటి పేజీ తరువాయి

కోసం షోరూమ్‌లను ఏర్పాటు చేయడానికి మాత్రం కంపెనీ ఆసక్తి కనబరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల (ఈవీ) తయారీని ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకొచ్చిన నూతన పథకం మార్గదర్శకాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో కుమారస్వామి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, "టెస్లా కేవలం షోరూమ్‌లు నెలకొల్పడంపైనే దృష్టి సారించింది. భారత్‌లో కార్ల తయారీకి ఆ సంస్థ ఇష్టపడటం లేదు. ఈ దిశగా వారి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనగానీ, ఆసక్తిగానీ వ్యక్తమవలేదు" అని తెలిపారు. అంతేకాకుండా, భారత ప్రభుత్వం విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సాహక పథకంపై నిర్వహించిన చర్చల్లో కూడా టెస్లా ప్రతినిధుల భాగస్వామ్యం పరిమితంగానే ఉందని ఆయన గుర్తుచేశారు. "ఈ పథకానికి సంబంధించిన భాగస్వాములతో జరిగిన సమావేశాల్లో టెస్లా ప్రతినిధులు కేవలం తొలి విడత చర్చలకు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగిన రెండు, మూడో విడత చర్చల్లో వారు పాల్గొనలేదు" అని కుమారస్వామి పేర్కొన్నారు. కాగా, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గత ఏడాది ఏప్రిల్ నెలలో భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ కార్యకలాపాల కారణంగా ఆ పర్యటన రద్దయిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా, టెస్లా భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ట్రంప్, ఎలాన్ మస్క్‌తో కలిసి పాల్గొన్నారు. ఆ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వాడుకోవాలని చూస్తోంది. సుంకాల ద్వారా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం కష్టతరంగా మారుతోంది. ఉదాహరణకు భారత్ తీసుకోండి! ఇప్పుడు మస్క్ భారత్‌లో ఫ్యాక్టరీ పెట్టడానికి సిద్ధమవుతున్నారు. అది ఆయనకు మంచిదే కావచ్చు, కానీ అమెరికా పరంగా చూస్తే ఇది చాలా అన్యాయమైన నిర్ణయం" అని వ్యాఖ్యానించారు. గతంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీని కూడా ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. విద్యుత్తు కార్లపై భారత్‌లో అధిక సుంకాలు ఉన్న విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు, వీలైనంత త్వరగా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరేలా కలిసి పనిచేయాలని ఆ భేటీలో నిర్ణయించినట్లు ట్రంప్ వెల్లడించారు.

ట్రంప్ ఇదే విధమైన వైఖరిని ఐఫోన్‌ల తయారీ సంస్థ యాపిల్ విషయంలోనూ ప్రదర్శించారు. యాపిల్ భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడాన్ని ఆయన ఇష్టపడలేదు. ఒకవేళ భారత్‌లో తయారైన ఫోన్‌లను అమెరికాలో విక్రయించాలంటే, వాటిపై 25 శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందేనని యాపిల్ సంస్థకు ట్రంప్ గతంలో స్పష్టం చేశారు.

## బెయిల్ పై బయటకు రాగానే మరో కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారని విమర్శంచారు. గుంటూరు జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేశ్, పార్టీ నేత తురకా కిశోర్ లను సజ్జల పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడం, అరెస్ట్ చేయించడం వంటి పనులను కూటమి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులను పెద్ద సంఖ్యలో అరెస్ట్ చేసి, జైలుకు పంపించారని అన్నారు. ఆ తర్వాత వైసీపీ నేతలు, కార్యకర్తలను టార్గెట్ చేశారని మండిపడ్డారు. సామాన్యులు, జర్నలిస్టులపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారని దుయ్యబట్టారు. నందిగం సురేశ్ పై 12 కేసులు పెట్టారని... ఒకదాని తర్వాత మరో కేసు నమోదు చేయడం... బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ మళ్లీ జైలుకు పంపడం చేస్తున్నారని సజ్జల మండిపడ్డారు. ఆయన బెయిల్ పై బయటకు రాగానే మరో పీటీ వారెంట్ తో రెడీగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కరోనాపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు... 6 వారాల్లో రిపోర్ట్ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు..

- మొదటి పేజీ తరువాయి

కలెక్షన్, ట్రాన్స్పోర్టేషన్, పరీక్ష విధానంపై నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. మహమ్మారి ఇంకా ముగియలేదని పేర్కొంది కోర్టు. దేశవ్యాప్తంగా కోవిడ్-19 కేసుల విజృంభిస్తున్న నేపథ్యంలో కోర్టు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

మే 30, 2023న జరిగిన కీలక సమావేశం ఫలితాలకు సంబంధించి ఎటువంటి అప్ డేట్ అందలేదని గుర్తించిన కోర్టు మే 28న ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఆ సమావేశంలో, కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల నుండి పాథాలజీ, బయోకెమిస్ట్రీ, హెమటాలజీ, మైక్రోబయాలజీ నిపుణులతో కూడిన నాలుగు నిపుణుల ఉపకమిటీలను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. శాంపిల్ సేకరణ కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను నిర్వచించడానికి, సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, కోవిడ్-19 శాంపిల్స్ ట్రాన్స్పోర్టేషన్, స్టోరేజ్ కోసం ఒక విధానాన్ని రూపొందించడం ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం.

కరోనా వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు రిపోర్ట్స్ వస్తున్నాయని.. ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొంది ఢిల్లీ కోర్టు. సంబంధిత అధికారులకు ఈ ఉత్తర్వు గురించి తెలియజేయాలని మరియు ఆరు వారాల్లోగా వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్ మోనికా అరోరాను కోర్టు ఆదేశించింది. జులై 18, 2025న ఈ అంశంపై తదుపరి విచారణ జరగనుంది.

## ఎవరితోనూ పొత్తు పెట్టుకోము

- మొదటి పేజీ తరువాయి

హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు పలు ఆరోపణలు చేశారు. "రేవంత్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక్క చెరువు అయినా తవ్వారా? రైతుబంధు, రైతుబీమా పథకాలను ఎగ్గొట్టారు. రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయకుండా కొంతే చేశారు" అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలను హరీశ్ రావు ఖండించారు. "కొందరు పనిగట్టుకుని బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలుస్తుందని ప్రచారం చేస్తున్నారు. మా పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు. ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తుంది. ఈ విషయంపై కేసీఆర్ గారు ఇప్పటికే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు రావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. "అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా సరే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలో కొందరు అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని, వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసుకుంటున్నామని, సమయం వచ్చినప్పుడు వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అందాల పోటీల నిర్వహణ సరిగా లేదని, దీనివల్ల రాష్ట్ర పరువు పోయిందని హరీశ్ రావు ఆరోపించారు. "అందాల పోటీలు నిర్వహించడం కూడా చేతకాక రాష్ట్ర ప్రతిష్ఠను మసకబార్చారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, సీసీ ఫుటేజీని బయటపెట్టాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు మంత్రి లోకేశ్ ఓ ప్రకటన చేశారు. "ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ మీరు (జగన్ రెడ్డి) తీవ్ర ఆరోపణలు చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటీ పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయల చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. అలాగే, కాపులుప్పాడలో ఎకరా యాభై లక్షల రూపాయల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. కేవలం బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు, మీరు చేసిన ఆరోపణలను నిరూపించండి. ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా జగన్ రెడ్డి గారు?" అని ప్రశ్నించారు.

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేకపోయారని, పైగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని లోకేశ్ ఆరోపించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని తాము పనిచేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నామని, నూతన కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. "ఈనో వాడండి, కాస్త రిలీఫ్ వస్తుంది" అంటూ లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా ఆధారాలతో వస్తే చర్చకు సిద్ధమని ఆయన పునరుద్ఘాటించారు.

## కూకట్ పల్లి డ్రగ్స్ కేసులో ఆంధ్రా కానిస్టేబుల్ : పోలీసుల దాడితో పరారీ

- మొదటి పేజీ తరువాయి

ఏపీలోని అద్దంకికి చెందినవారని తెలుస్తోంది. ఈ కేసులో తిరుపతికి చెందిన మరో కానిస్టేబుల్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్స్ నుంచి 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్., స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు. పరారీలో ఉన్న కానిస్టేబుల్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ దందా యథేచ్ఛగా సాగుతోంది.

పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ తరచూ స్మగ్లర్ల ఆగడాలకు అంతు లేకుండా పోతోంది.. శనివారం ( మే 30 ) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టుబడింది. ఒకటిన్నర కిలోల హెరాయిన్‌ను ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. నగర శివారు షాద్‌నగర్‌లోని ఓ దాబాలో స్మగ్లర్ల ముఠా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఎస్వోటీ పోలీసులు సదరు దాబాపై మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.3 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యువత జీవితాన్ని చిత్తు చేస్తోన్న మత్తు పదార్థాలు, డ్రగ్స్?ను ఉపేక్షించొద్దన్న ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్?గా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్ స్మగ్లర్ల ఆట కట్టిస్తున్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## చంద్రగిరి కోటలో ఈ నెల 4న యోగ : తిరుపతి ఆర్‌డిఓ రామ్మోహన్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 2 :** యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా జూన్ 4 బుధవారం నాడు చంద్రగిరి కోట నందు నిర్వహించ నున్న యోగ కార్యక్రమానికి ఔత్సాహిక ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులను అవగాహన కల్పించి మొబిలైజేషన్ చేయాలని చంద్రగిరి నియోజకవర్గ ఎంపీడీవోలు తాసిల్దారులకు సంబంధిత అధికారులకు ఆర్డిఓ తిరుపతి రామ్మోహన్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి తో కలిసి చంద్రగిరి నియోజకవర్గ ఎంపీడీవోలు తాసిల్దార్లు పోలీస్ అధికారులు తదితరులతో ఈ నెల 4న చంద్రగిరి కోట నందు నిర్వహించనున్న యోగ కార్యక్రమానికి మొబిలైజేషన్ పై, ట్రాఫిక్ నియంత్రణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్డిఓ మాట్లాడుతూ యోగా నిర్వహణ నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ ఎంపీడీవోలు ఔత్సాహిక ప్రజలు యువత విద్యార్థిని విద్యార్థులు తదితరులను మొబిలైజేషన్ చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ అధికారులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసి జూన్ 4వ తేదీన చంద్రగిరి కోటలో జరగబోవు యోగా శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఎంపీడీవోలు తాసిల్దారులు, ఆర్డీవో కార్యాలయం ఏవో, సిబ్బంది, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 299 అర్జీలు

ఆర్జీల పరిష్కారానికి మానవతాదృక్పదంతో వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 2 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని తరువాయి 4లో..

## యోగా రోజువారీ దిన చర్య కావాలి

### ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యత తెలుసుకొని అనుసరించాలి : జిల్లా కలెక్టర్, ఎస్పి



**పెనుమూరు, పెన్ పవర్ జూన్ 02 :** యోగాను రోజువారీ దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడంద్వారా అనారోగ్య సమస్యలు రావని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జి డి నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం పులిగుండు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమము లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం నకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. పర్యాటక ప్రాంతాలలో యోగపై అవగాహన కల్పించేందుకు ఇదివరకే పర్యాటక కేంద్రమైన కాణిపాకం దేవస్థానంను సమన్వయం చేసుకొని యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. పులిగుండు నందు నేడు నిర్వహిస్తున్న కార్యక్రమంలో 2,300 మంది దాకా భాగస్వాములై విజయవంతం చేయడం జరిగిందన్నారు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఇప్పటి వరకు సుమారుగా రెండు లక్షల యాభై వేల మంది యోగాంధ్రా-2025 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు. జూన్ 21వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...బి ప్రతి ఒక్కరూ యోగ యొక్క ప్రాధాన్యత తెలుసుకునేందుకు ప్రభుత్వం వారు నెల రోజులు (మే 21






నుండి జూన్ 21 వరకు) గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సోమవారం పులిగుండులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల లోపు ఎండలో ఉండడం ద్వారా డి విటమిన్ అందుతుందని, కూరగాయలు వంటి ఆహారం తీసుకోవడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం వంటి అలవాట్లతో యోగాని కూడా చేర్చుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. యోగా గురువులు యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా వింటూ అధికారులు యువత మహిళలు ఆసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా పర్యాటక శాఖ అధికారి గౌరీ, డిఆర్‌డిఏ పిడి తులసి, డిఎస్డిఓబాలాజీ,చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, మహిళలు, ఎస్.వి.సెట్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 65 లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం, పెన్ పవర్ జూన్ 02 :** వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని అశోక్ నగర్ లో 65 లక్షలతో నిర్మించిన మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఇదే మసీదుకు తానే భూమి పూజ చేశానని, ఇప్పుడు ఆ మసీదు ప్రారంభోత్సవం కూడా తన చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది మతపెద్దలు ముతవల్లుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక హజ్ యాత్ర, దుల్హన్ పథకం, షాదీఖానాలకు సహకారం అందిస్తోందన్నారు. నగరంలో మొత్తం 125 మసీదులు

## రేపు అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభోత్సవం

- అనంతపురం రైల్వేస్టేషన్‌ని తనిఖీ చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి వి.సొమ్మన్నతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 02 :** అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం-బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ రైలు సేవ ఆమోదం మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది. ఈ నూతన రైలు సేవను జూన్ 4, 2025 (బుధవారం) మధ్యాహ్నం 1:30 గంటలకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది. ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, వి. సొమ్మన్నకి, అలాగే దక్షిణ మధ్య మరియు దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడనుందని ఎంపీ తెలిపారు. ఈ మెము రైలు ముఖ్యంగా సామాన్య తరువాయి 4లో..

## శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం



**తిరుపతి పెన్ పవర్ జూన్ 2 :** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం 07.02 – 07.20 గంటల మధ్య మిథున లగ్నంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీవారి ఆస్థానం ఘనంగా జరిగింది. అంతకుముందు శ్రీగోవిందరాజ స్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మిథున లగ్నంలో శ్రీ గోవిందరాజస్వామి వారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణ కార్యంలో గరుడారోహణం చేసిన పుణ్యంతో సాటిరాదని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది.

**బ్రహ్మోత్సవాలకు టిటిడి ఏర్పాట్లు :**

శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. మూలవిరాట్ తోపాటు వాహనసేవలను భక్తులు సంతృప్తిగా దర్శించుకునేందుకు వీలుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధానంగా జూన్ 06న గరుడ వాహనం, జూన్ 09న రథోత్సవం, జూన్ 10న చక్రస్నానం జరుగనున్నాయి. వాహనసేవల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకునేలా చర్యలు చేపట్టారు. వాహనసేవలను తరువాయి 4లో..

## ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలి

- యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం
- జనవరిలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించేందుకోసం రూ. 50 లక్షలు మంజూరు
- గుత్తి కోట గుర్రపు శాలలో యోగాంధ్ర- 2025లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 02 :** 2026 జనవరి నెలలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షలు మంజూరు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గుత్తి పట్టణంలోని గుత్తి కోట గుర్రపు శాలలో యోగాంధ్ర-2025లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్, జిల్లా అధికారులు, గుత్తి పట్టణ ప్రజలు, వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, విద్యార్థినీ విద్యార్థులు,యోగా సాధకులు, గుత్తి కోట పరిరక్షణ సమితి సభ్యులు, తదితరులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం యోగా మాసంలో భాగంగా జిల్లాలో 4 పర్యాటక ప్రదేశాలలో ఒకటైన గుత్తి కోటను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. చారిత్రాత్మకమైన గుత్తి కోటలో ఉదయం 7.00 గంటల నుంచి 8:30 వరకు యోగా అభ్యాసాన్ని చేయడం జరిగిందన్నారు. ముందుగా కోట కింద నుంచి పైకి 20 నిమిషాలు ఎక్కడం ఒక వ్యాయమమని, పైకి వచ్చాక స్ట్రెచ్చింగ్ ఎక్సర్సైజ్ చేసుకొని యోగా చేయడం జరిగిందని, దాదాపు వేల మంది జిల్లా, మండల అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, యోగా సాధకులు అందరితో కలిసి చల్లని గాలితో చక్కటి వాతావరణంలో యోగా చేయడం చాలా ఆహ్లాదకరంగా, సంతోషంగా ఉందన్నారు. అందరూ యోగాని మన జీవితంలో భాగం చేసుకుంటూ ఆరోగ్యమైన జీవితాన్ని తీర్చిదిద్దుకుంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. తద్వారా ఆసుపత్రులలో

జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు

## మాలేరియా మాసోత్సావాలు

క్షయ నిర్మూలనపై అందరికీ అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ జూన్, 02 :** మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించే మాలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మాలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మలేరియా నివారించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సావాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం

## అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : సిడిపిఓలు, సూపర్ వైజర్‌లు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి : రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ






**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 02 :** జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనలు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎ.సూర్య కుమారి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలలో త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. నీటి అవసరాల కొరకు పైప్ లైన్‌లు, బోర్ వెల్స్, సింటెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు అప్రోచ్ రోడ్ చేయాలన్నారు. బాల్య వివాహాలు కట్టడి చేయాలన్నారు. చిత్తూరు జిల్లా తమిళ నాడు, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడం తో సరిహద్దు రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకుని బాల్య వివాహాలు కట్టడి చేయాలన్నారు. కిశోర వికాసం ద్వారా కౌమార దశలో గర్భం దాల్చడంపై వచ్చే ఆరోగ్య, ఆర్థిక సమస్యలను కిశోర బాల బాలికలకు వివరించాలన్నారు. సెర్ప్, డిఆర్‌డిఏ, డిపిఓ, డిఎం అండ్ హెచ్ఓలు సమన్వయంతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మేనరికం వివాహాల వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలన్నారు. సూపర్ వైజర్‌లు క్రమంగా అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలన్నారు. తక్కువ బరువు ఉన్న అంగన్వాడి పిల్లల కు పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ హాజరు వంద శాతం ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల వివరాలను మండలాల వారీగా పంపాలన్నారు. అంగన్వాడీ పిల్లల ఎత్తు బరువులను కచ్చితత్వం తో కొలవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి పిల్లల తక్కువ బరువుకు గల కారణాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. పిల్లల్లో అభ్యసన సామర్థ్యం పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తరువాయి 5లో..

## విద్యార్థులలో మానవ విలువలను పెంపొందించే వినూత్న కార్యక్రమం "సద్గమయ"





**తిరుపతి పెన్ పవర్ జూన్ 2 :** దేశ భవిష్యత్తుకు పునాదులైన విద్యార్థులలో హిందూ సనాతన ధర్మం బోధించి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో టీటీడీ త్వరలో సద్గమయ అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టనుంది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోనిసమావేశ మందిరంలో టీటీడీ జేఈఓ శ్రీ వీరబ్రహ్మం సోమవారం ఈ కార్యక్రమంపై అధికారులతో సమీక్షా నిర్వహించారు. విద్యార్థులలో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారు. ముందుగా హెచ్ డి పీపీ కార్యదర్శి శ్రీ శ్రీరామ్ రఘునాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ప్రధాన అంశాలను వివరించారు. విద్యార్థులలో నైతికత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల ప్రేమ-ఆప్యాయత-కృతజ్ఞత, కరుణ, సమగ్రతలను పెంపొందించడం ద్వారా విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం మొదటగా టిటిడి పాఠశాలల విద్యార్థులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆల్ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి శ్రీ రాజ గోపాల్, ఎస్ ఈ శ్రీ మనోహరం, డిఈవో శ్రీ వెంకట సునీల్, వీజీవో శ్రీమతి సదా లక్ష్మి, సిఎంవో డాక్టర్ నర్మద, అదనపు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, డిఈ ఎలక్ట్రికల్ శ్రీమతి సరస్వతి, ఎస్వీబీసీ ఓఎస్డీ పద్మావతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన తప్పనిసరి



**పలమనేరు మే 2, (పెన్ పవర్) :** ఖరీఫ్‌లో సాగుచేసే పంటలపై అవగాహన అవసరమని కలికిరి కె.వి.కె. శాస్త్రవేత్త పీరూసాహెబ్ అన్నారు. సోమవారం గంగవరం మండలం లోని జీడిమాకుల పల్లె గ్రామంలో నిర్వహించిన కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నందు ఆయన రైతులతో మాట్లాడారు. ఇందులో భాగంగా ఖరీఫ్‌లో సాగు చేయవల్సిన వేరుశనగ సాగు రకాలు,విత్తన శుద్ధి, కలుపు మందులు గురించి అవగాహన కల్పించారు. వేరుశనగ విత్తిన వెంటనే కలుపునాశని అయిన డైక్లో సులామ్ 12గ్రాములు ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. సోలార్ కంచె ఉపయోగించి అడవి పందుల నివారణ చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు సి.శివకుమార్ మాట్లాడుతూ.. రైతులు వాడే ఎరువులు, పురుగు మందులు అవసరం మేరకు వాడాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని తెలిపారు.గంగవరం వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ.. వనం మనం కార్యక్రమం క్రింద గట్లపై చెట్లు నాటుకోవడానికి అల్లనేరేడు,చింత, ఎర్రచందనం మొక్కలు రైతులకు ఉచితంగా ఇస్తారని తెలిపారు.ఇందులో కొంతమంది రైతులు మాట్లాడుతూ.. అడవి పందుల సమస్య,కోతులు, వరిలో ఎలుకలు మరియు అల్లనేరేడులో పూత రావట్లేదని తెలుపగా అందుకు శాస్త్రవేత్తలు తగిన సమాధానా లిచ్చారు. ఇందులో వి.ఏ.ఏ మమత మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి



**శ్రీ కాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ జూన్ 2 :** మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి వెంకటరమణ సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళ హస్తీశ్వర దేవస్థానానికి విచ్చే శారు. ఆలయ అధికారులు వారికి దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం అనంతరం వారికి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

## 27వ, 28వ వార్డుల్లో నాణ్యతతో రోడ్డు పనులు



**ధర్మవరం పెన్ పవర్ జూన్ 02 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో ప్రారంభమైన రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇటీవల 27వ మరియు 28వ వార్డుల్లో మంత్రి గారు స్వయంగా శంకుస్థాపన చేసిన రోడ్డు అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అధిక నాణ్యతతో చేపట్టబడింది. ఈ పనుల పురోగతిని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు స్వయంగా పరిశీలించారు. 27వ మరియు 28వ వార్డు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిస్తూ, బాధ్యత వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పనుల్లో ఎలాంటి విళంబం లేకుండా, నిర్మాణ నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. మన మంత్రి గారు ప్రజల సమస్యలను గుర్తించి, రోడ్డు వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ఈ పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తవ్వాలన్నదే మా అభిమతం. ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు. ప్రాంత ప్రజలు అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.



టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

# ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్సా?

### - జిల్లా ప్రెసిడెంట్ సంజీవ్ నాయక్





**పలమనేరు జూన్ 2, (పెన్ పవర్) :** ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్సా? ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని గ్రామ,వార్డు ఎనర్జీ అసిస్టెంట్లు ప్రతి నిత్యం రేయనక, పగలనక తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తున్న ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ ఎలా అమలకు సాధ్యమవు తుందని,ఇది ముమ్మాటికీ చట్ట వ్యతిరేకమని సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ సంజీవ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గమైన విధానాన్ని ఏఐటీయూసీ అనుబంధ సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు.ఆదివారం ఆయన తన విధులు నిర్వహిస్తూ మీడియాతో మాట్లాడారు. దేశంలోని ప్రభుత్వ పరిశ్రమలలో కానీ ప్రభుత్వ రంగ సంస్థలలో కానీ ఎక్కడాలేని విధానాన్ని ఒక ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో మాత్రమే కొత్త విధానాలకు రూపకల్పన జరుగుతుందని విమర్శించారు.కొత్త సర్వీస్ రూల్స్ తీసుకురావడం, దీనిని వ్యతిరేకిస్తే మళ్లీ వాటి రద్దుకు కమిటీలు వేయడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు.

విద్యుత్ సంస్థలో ఉన్న పాత ఉద్యోగుల కంటే 100శాతం అధిక పనిభారాన్ని మోస్తూ సంస్థ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్న వారి పట్ల దయతో వారికి రావాల్సిన హక్కులను కల్పించాల్సింది పోయి,మళ్ళీ బానిస వ్యవస్థను ఎనర్జీ అసిస్టెంట్ల రూపంలో సమాజానికి పరిచయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయాల హేతుబద్ధీకరణ తీసుకురావడం జరుగుతుందని దీని మూలంగా సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు అందరికీ పనిభారం పెరగడమే కాకుండా ప్రమోషన్లు,పిఆర్సి లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అంతేకాకుండా సచివాలయంలోని కొన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్లను కల్పించాలని, మిగిలి ఉన్న ఇతర ఉద్యోగులకు కూడా ఆయా శాఖలలో ముందుగా ప్రమోషన్లు కల్పించాక హేతుబద్ధీకరణ చేపట్టి,అవసరమైన ఉద్యోగులను నియమించుకోవాలన్నారు. ఎనర్జీ అసిస్టెంట్లు రెండు రకాల పడవలలో ప్రయాణం చేయాల్సి వస్తుందని, సచివాలయ ఉద్యోగులకు అందిస్తున్న కనీస ప్రయోజనాలను అందించడం లేదన్నారు.విద్యుత్ సంస్థ ఉద్యోగులకు అందిస్తున్న ప్రయోజనాలను అందించకుండా ఎనర్జీ అసిస్టెంట్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని నిలదీశారు. సమస్యలన్నింటి పైన త్వరలో జూనియర్ లైన్ మెన్ గ్రేడ్ 2 అసోసియేషన్ లతో ఐక్యంగా ముందుకు సాగేందుకు కలిసి చర్చించడం జరుగు తుందని,మిగిలిన అసోసియేషన్లను కలుపుకొని జేఏసీగా ఏర్పడి త్వరలోనే విజయవాడ నందు భారీ బహిరంగసభ నిర్వహిస్తామని హెచ్చరించారు. కావున ప్రతి జేఎల్ఎం గ్రేడ్ 2 లు చైతన్య వంతులై ముందుకు వచ్చి పోరాడాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో ఆయనతో బాటు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టీబీ క్యాంపైన్ బ్యానర్స్, పోస్టర్స్ ఆవిష్కరించిన కలెక్టర్





**తిరుపతి, పెన్ పవర్ జూన్ 2 :** తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్ ఆధ్వర్యంలో శుభం బన్సల్ జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జిల్లా కుష్టు మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి తో కలసి ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్, ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపైన్ బ్యానర్స్, పోస్టర్స్ మరియు పాంప్లెట్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. టిబికి సంబంధించిన స్థిరమైన లక్ష్యాలను సాధించే ప్రయత్నాన్ని వేగవంతం చేయడానికి 33 రాష్ట్రాల/ కేంద్ర పాలిత ప్రాంతాలను గుర్తించ బడిన 347 ప్రాధాన్యతా జిల్లాలలో 100 రోజుల తీవ్ర తర మైన టిబి ముక్త అభియాన్ ను ప్రారంభించిందని తెలిపారు. ఇందులో ఎన్నికైన ప్రతినిధులు, మంత్రిత్వ శాఖలు, పాఠశాలలు, పంచాయతి రాజ్ సంస్థలు స్వయం సహాయక బృందాలు, అంగన్ వాడీలు, స్థానిక ప్రభుత్వేతర సంస్థల భాగస్వామ్యం తో జన భాగీదారి కార్యక్రమాలు అమలు చేయబడు తాయని తెలిపారు.

అలాగే టిబి పై అవగాహన పెంచడానికి ముందస్తు ఆరోగ్యం కోరుకునే ప్రవర్తనను ప్రోత్సహించడానికి ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఎల్ఏ టి ఓ డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి తో బాటు డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద మూర్తి, టిబి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం టిడిపి యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ /ప్రతినిధి/ జూన్ 2 :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ యువ నాయకుడు, మాజీ కౌన్సిలర్ మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 23వ వార్డు పరిధిలోని చౌక దుకాణం వద్ద ప్రజలకు బియ్యం, చక్కెరను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అది ప్రజలకు మేలు చేయకపోగా కష్టాలను తెచ్చిపెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను ఇంటింటికి అందజేస్తామని చెప్పిందన్నారు. అయితే అది మాటలకే పరిమితం అయిందన్నారు. ఎండీయూ వాహనాలు వీధి చివరన పెట్టుకోవడంతో కార్డుదారులు అక్కడికి పరుగులు తీయాల్సి వచ్చేదని తెలిపారు. వేచి చూసి నిత్యావసర సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆ వాహనం ఎపుడు వస్తుందో తెలియని ప్రజలు తమ జీవనాధారం మానుకుని గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందనిచెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎండీయూ వాహనాలను రద్దు చేసి పాత రేషన్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో ప్రజలు 1 నుంచి 15వ తేదీలోపు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8గంటల వరకు ఎపుడైనా బియ్యం తదితర వస్తువులను తీసుకునే వెసలుబాటు లభించిందన్నారు. ఇక దివ్యాంగులు, వృద్ధులకు 1 నుంచి 5వ తేదీలోపు మధ్యాహ్నం 12 నుంచి 4గంటల లోపు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం ఆయన కార్డుదారులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

### - నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం పెన్ పవర్ జూన్ 02 :** ధర్మవరం పట్టణంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు వడ్డె ఓబన్న గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉన్న కారణంగా ఈ వేడుకకు రాలేకపోయారు. అయితే, ఆయన హృదయపూర్వకంగా వడ్డె ఓబన్నకి నివాళులు అర్పిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న త్యాగాలు అనంతమైనవి. అటువంటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి జీవిత చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలనే మహత్తర లక్ష్యంతో ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది అని పేర్కొన్నారు. వేడుకలో హరీష్ బాబు గారు వడ్డె ఓబన్న గారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, వారి స్మృతిని స్మరించుకున్నారు. ఆయన ప్రసంగంలో ఓబన్న గారి పోరాట పటిమ, దేశభక్తి, సామాజిక సేవపై విశేషంగా ప్రస్తావించారు. వడ్డె ఓబన్న గారు కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడే కాదు, ఓ ప్రజావేత్తగా ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడు. వారి జీవితం ఈ తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ వేడుకకు వడ్డే సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, వడ్డే శిన, నారప్ప, పోతుకుంట రాజు, రమణ, రవి, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ /ప్రతినిధి /జూన్ 2 :** తొట్టంబేడు మండల వార్త విలేఖరి చిట్టత్తూరు మెహర్ కుమార్ అకాల మరణానికి చింతిస్తూ, ఆయన కుటుంబానికి తక్షణ అవసరాలకు ఉపయోగపడే ఉద్దేశంతో కొందరు మానవతా మూర్తులు బిజెపి నాయకులు కోలా ఆనంద్ 15000 రూపాయలు,గాలి చలపతి నాయుడు 5000 రూపాయలు,కామేష్ యాదవ్ 5000 రూపాయలు, ప్రకాష్ నాయుడు 5000 రూపాయలు, రెడ్డివారి గురవారెడ్డి 2000 రూపాయలు అందజేశారు.తెలుగుదేశం పార్టీ బిసిల రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు ఆధ్వర్యంలో మెహర్ తో కలిసి పనిచేసిన సహచర పాత్రికేయ సోదరులు వారి తల్లికి అందజేశారు. ఆర్థిక సాయం చేసిన సహృదయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట చంద్రశేఖర్, ధన శేఖర్, జులేషా, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం



(3వ పేజీ తరువాయి) భక్తులు తిలకించేందుకు వీలుగా రైల్వేస్టేషన్, విష్ణునివాసం, గోవిందరాజస్వామి పుష్కరిణి ప్రాంతాల్లో డిజిటల్ స్క్రీన్లు (ఎల్ఇడి)లు ఏర్పాటు చేశారు. ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీ పాలు, పుష్పాలతో సుంద రంగా అలంకరించారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ కోసం తగినంత మంది శ్రీవారి సేవకులను కేటాయించారు. భక్తులకు అన్నప్రసాదాలు, వాహన సేవల్లో మజ్జిగ, తాగునీరు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాహనసేవల ముందు ఆకట్టుకునేలా నిపుణులైన కళాకారులతో భజనలు, కోలాటాలు, ఇతర సాంస్క తిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో మొదటిరోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు కల్యాణమండపంలో స్నపనతిరుమంజనం వేడుకగా జరగనుంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలు రకాల పండ్లరసాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహన సేవ జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు రాత్రి 07 గంటల నుండి 9.00 గంటల వరకు పెద్దశేషవాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

**పెద్ద శేష వాహనం విశిష్టత :** పెద్ద శేషుడు ఏడుకొండలకు, ఏడులోకాలకు సంకేతంగా ఏడుపడగలు గల ఆదిశేషుడు. వాహనరూపంలో శ్రీగోవిందరాజ స్వామిని స్తుతిస్తూ, స్వామికి మంచం, పరుపు, ఛత్రం మూడూ తానే అయి 'శేషశాయి' అనే పేరును సార్థకం చేస్తున్నాడు. శ్రీవారికి విశ్రాంతికీ, సుఖనిద్రకూ కారణమవుతున్నాడు. తనను, శేషుణ్ణీ దర్శించే భక్తుల్ని కాపాడుతానని, మీరందరూ శేషుని వలే నాకు నిత్యసేవకులుగా ఉండి సత్ఫలాలు పొందాలని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు ప్రబోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి , ఏఈవో శ్రీ కె.మునికృష్ణారెడ్డి , శ్రీవారి సేవకులు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 299 అర్జీలు



(3వ పేజీ తరువాయి) జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :** రెవెన్యూ -158, పంచాయతీ రాజ్ -23, వాటర్ రిసోర్సెస్-2, పోలీస్ శాఖ - 15, సాంఘిక సంక్షేమ శాఖ-1, రూరల్ పావర్టీ -13, రూరల్ డెవలప్మెంట్-2, సివిల్ సప్లై-15, విద్యా శాఖ-4, ఎస్ఎస్ఎల్ఆర్-16, ఏపీఎస్పీడిసిఎల్-8, ఏపిఎస్డబ్ల్యు ఆర్ఐఈఎస్-7, ఎంప్లాయ్ మెంట్ & ట్రైనింగ్-1, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్-12, దేవాదాయ శాఖ -2, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి-1, పబ్లిక్ హెల్త్-3, మెడికల్ ఎడ్యుకేషన్-1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-3, జిఎస్ డబ్ల్యు ఎస్-2, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ -4, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్-1, అటవీ శాఖ-2, ఏపి స్టేట్ ఇరిగేశన్-1, కార్మిక శాఖ-1, వికలాంగులువయో వృద్దుల శాఖ -1 వెరసి మొత్తం 299 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## రేపు అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభోత్సవం



(3వ పేజీ తరువాయి) ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. కేవలం 50 రూపాయల టికెట్ ధర తో బెంగుళూరుకు చేరుకోవచ్చు. చిరు ఉద్యోగులకి, ఉద్యోగ అన్వేషణలో వున్న నిరుద్యోగులకు, వ్యాధి గ్రస్తులు మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని ఆసుపత్రికి వెళ్లి రావటానికి ఈ రైలు ఎంతో సౌకర్యంగా వుంటుంది.

## 65 లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం



(3వ పేజీ తరువాయి) ఉన్నాయని, అక్కడ ఏమైనా మరమ్మతులు, మౌళిక సదుపాయాల కోసం నిధులు వచ్చేలా తన వంతుగా సహకరిస్తానన్నారు. కబరస్థాన్‌లో కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ముస్లిం సోదరులకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలోని అనేక అంశాల్లో సానుకూలంగా స్పందించిందన్నారు. ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఏపీ ఈ విషయంలో రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. షకీల్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మసీదు కె.ఎం సఫివుల్లా వివిధ రాష్ట్రాల నుంచి ముతవల్లులు, మత పెద్దలు, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డ్రోన్లతో గస్తీ



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి /జూన్ 2 :** శ్రీకాళహస్తిలో వనౌన్ పోలీసులు ఆదివారం డ్రోన్ ద్వారా గస్తీ నిర్వహించారు. పట్టణంలోని ఎంజీ స్ట్రీట్, కొండమిట్ట, నెహ్రూ వీధి ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించనున్నట్లు సీఐ గోపి తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

**(3వ పేజీ తరువాయి)** ఉన్న సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. అవసరమైన కేంద్రాలలో త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం పనులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సిడిపిఓ లు, సూపరింటెండెంట్ల పని తీరును తనిఖీ చేయడం జరుగుతున్నారు. జిల్లాలో పురుషులతో పోలిస్తే స్త్రీ జనాభా తక్కువ ఉందని, లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడానికి, కౌమార బాలికలు గర్భం దాల్చకుండా బేటి బచావో, బేటి పడావో ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 410 కౌమార గర్భాలు నమోదు కావడం జరిగిందని, దీనిని అరికట్టడానికి సిడిపిఓలు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పని చేయాలన్నారు. కిషోర వికాసం సమ్మర్ క్యాంపెయిన్ ద్వారా 612 సచివాలయాల ద్వారా 608 మంది పిల్లలను రిజిస్ట్రేషన్ చేసి రాష్ట్రంలో మూడవ స్థానం లో ఉన్నామన్నారు. ఈ సమీక్షా సమావేశానికి ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, డిఎం అండ్ హెచ్ఓ డా.సుధా రాణి, సాంఘీక సంక్షేమ శాఖ డిడి చెన్నయ్య, పిఆర్ఎస్ ఈ చంద్ర శేఖర్, ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఈ విజయ్ కుమార్, మహిళా పోలీస్ ఎస్ఐ నాగ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలి



**(3వ పేజీ తరువాయి)** రోగుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. గుత్తి కోటను అభివృద్ధి చేయాలని స్థానిక సంఘాలు, ప్రజలు అడగడం జరిగిందని, ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని, గుత్తి ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి నెలలో నిర్వహించడానికి ప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసిందన్నారు. గుత్తి కోటను క్షుణ్ణంగా పరిశీలించి ఇంకా ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ఇక్కడున్న సంఘాలతో చర్చిస్తామని, గుత్తి కోట అభివృద్ధికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. గుత్తి కోట కు మరింత ప్రాచర్యం కల్పించే ఉద్దేశంతో ఇక్కడ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక యోగా గురువు కృష్ణయ్య, గుత్తి కోట పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ లను శాలువాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు స్థానిక మహర్షి దయానంద గురుకులంకు చెందిన ఎన్ సి సి విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖకు చెందిన యోగా గురువులు గురు రాజారావు, కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు

## మాలేరియా మాసోత్సావాలు

**(3వ పేజీ తరువాయి)** పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక టీ కప్ నీటిలో కూడా మలేరియా జీవి పుట్టే అవకాశం ఉందని అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వెక్టార్ హైజీన్ యాప్ లో ఎఎన్ఎంలు అపరిశుభ్రంగా ఉన్న ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంఎల్హెచ్పి సిబ్బంది నిర్వహిస్తున్న హెచ్2ఎస్ నీటి పరీక్షలను ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ సెక్రటరీ సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియాను పూర్తి స్థాయిలో నివారించడానికి గాను అన్ని పిహెచ్సి కేంద్రాల్లో ర్యాపిడ్ కిట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టి.బి. ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.

## వెన్నుపోటు దినం..... వైయస్సార్సీపి పిలుపు



**కడప పెన్ పవర్ జూన్ 2 :** వైయస్ఆర్సీపీ అధిష్టానం పిలుపుమేరకు ఈ నెల 4వ తేదీన జరగబోవు వెన్నుపోటు దినం అనే నిరసన కార్యక్రమం పై ఈరోజు కడప నగరంలో ని అపూర్వ కళ్యాణ మండపం నందు సమావేశం నిర్వహించి కార్పొరేటర్లకు, డివిజన్ ఇంచార్జ్ లకు, కో ఆప్షన్ మెంబర్లకు, ఇతర ముఖ్య వైఎస్ఆర్సిపి నాయకులకు తగు సూచనలు చేసిన కడప నగర మేయర్ శ్రీ కె.సురేష్ బాబు మరియు మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష.

## ఫ్లెక్సీలు, బ్యానర్లు, వలన నగరపాలక సంస్థ ఆదాయం ఎంత...



**కడప పెన్ పవర్ జూన్ 2 :** కడప నగరపాలక సంస్థ పిజిఆర్ఎస్ హాల్ నందు నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి గారిని కలిసి వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు ఈ క్రింది విధంగా సమాచారం అడిగారు. వై.యస్.ఆర్. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పబ్బపురం నందు మే నెల 27,28,29 తేదీలలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి గాను కడప నగరపాలక సంస్థ పరిధిలోని అన్నీ కూడల నందు మరియు కడప నగరం అంతా భారీగా ఫ్లెక్సలు, బ్యానర్లు, వెల్కమ్ బోర్డులు , కటౌట్లు ఇదు రోజుల పాటు ఏర్పాటు చేసినారు. ఇందుకు సంబంధించి పై ఫ్లెక్స్ లు, బ్యానర్లు, వెల్కమ్ బోర్డులు , కటౌట్ లకు గానులు ఎన్ని లక్షలలో నగరపాలక సంస్థకు ఆదాయము ఎంత వచ్చినదో పాలకవర్గానికి తెలియజేయవలసినదిగా కొరడమైనది.

## ఆర్టీసి బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచండి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**గుత్తి, పెన్ పవర్ జూన్,02 :** ఆర్టీసీ బస్టాండు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండు, డిపో పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజు ఉదయం తోపాటు మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు ఆర్టీసీ అధికారులు దగ్గర ఉండి పారిశుద్ధ కార్యక్రమాలను సంబంధిత సిబ్బందితో నిర్వహింపజేయాలన్నారు. బస్టాండ్ లోని బస్సుల రాకపోకలకు సంబంధించిన కాల నిర్ణయపట్టిక బోర్డును,మరుగుదొడ్లను పరిశీలించారు. బస్టాండు పాతబడి పోయిందని సదరు బస్టాండ్ ను పడగొట్టి నూతన బస్టాండ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. నూతన బస్టాండ్ నిర్మాణం జరిగే వరకు బస్టాండ్ ను ఎల్లవేళలా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్వహించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా డస్ట్ బిన్లలోనే చెత్తను వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాత డస్ట్ బిన్ల స్థానంలో నూతన డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలన్నారు. బస్సుల రాకపోకలపై ఎప్పటికప్పుడు అనౌన్స్మెంట్ ద్వారా ప్రయాణికులకు తెలియజేయాలన్నారు. బస్టాండ్ లోని దుకాణదారులు తమ దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డిపో



లోకి వెళ్లి డిపో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్,స్థానిక తహసిల్దార్ ఓబులేసు, అనంతపురం, గుంతకల్ డిపో మేనేజర్లు నాగభూపాల్, గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్రబాబు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 275 అర్జీలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్






**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 02 :** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.

**మొత్తం: 275 అర్జీలు** : రెవిన్యూ శాఖకు సంబంధించి 219, పోలీస్ 14, పంచాయతీ రాజ్ 1, డి ఆర్ డి ఏ 22, ఏపిఎస్పి డిసిఎల్ 4, డిస్టిక్ రిజిస్టర్ 1, డీఎస్ఓ 8, అనిమల్ హస్బెంద్రీ 1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 1, డిఎమ్ అండ్ హెచ్ ఓ 1, రూరల్ వాటర్ సప్లై 3, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు

### అన్ని కళాశాలల విద్యార్థుల నమోదు చేయించండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ జూన్, 02 :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్‌లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఉపాధి హామీ పనుల్లో లక్ష్యానికి అనుగుణంగా పురోగతి తీసుకురావాలి

### నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పెన్షన్లు, పీడీఎస్, విత్తనాల పంపిణీ, యోగాంధ్రపై దృష్టి పెట్టాలి :

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 02 :** ఉపాధి హామీ పనుల్లో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం, యోగాంధ్ర, తదితర అంశాలపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సిసి డ్రైన్స్ నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాల్లో పురోగతి తక్కువగా ఉందని, పెండింగ్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద పశువుల తొట్టెలు, పల్లె వనాలు, చెత్త కలెక్షన్ టబ్స్, లేబర్ బడ్జెట్, డైలీ లేబర్ టర్నవుట్, 90 డేస్ హౌసింగ్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారంపాండ్స్, మినీ అమృత్ సరోవర్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆయా మండలాల్లో తాగునీటి పథకాలకు సంబంధించి రోజువారీగా రిపోర్ట్ అందించాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా మండలాల్లో డ్రింకింగ్ వాటర్ స్కీములు, సిపిడబ్ల్యూ స్కీములు, బోర్ వెల్స్, సత్యసాయి స్కీము, ఇతర పథకాలు పనిచేస్తున్నాయా, మరమ్మత్తులు చేస్తున్నారా, తదితర వాటికి సంబంధించి రోజువారీగా మానిటర్ చేసి ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు నివేదిక అందజేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, విత్తనాల పంపిణీ, యోగాంధ్రపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎఫ్.పి షాపుల నుంచి 65 సంవత్సరాలుపైబడిన వారికి, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి ముందుగా ఇంటింటికి వెళ్లి రేషన్ సరఫరా చేయాలని, ఈ విషయమై మానిటర్ చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు సరిపడా వచ్చాయా, రైతుల రిజిస్ట్రేషన్ చేసుకుని సరిపడా ఇస్తున్నారా అనేది మానిటర్ చేయాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై కూడా ఈ వారంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కి సంబంధించి రోజు లక్ష రిజిస్ట్రేషన్స్ చేయించాలని లక్ష్యం కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కేటాయించిన లక్ష్యాన్ని రోజు పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి యోగా చేయాలని అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ యోగా చేసేలా చూడాలన్నారు. మండల స్థాయిలో యోగాంధ్ర కాంపిటీషన్స్ నాలుగు రోజులపాటు నిర్వహించాలని, కాంపిటీషన్స్ పెద్ద స్థాయిలో నిర్వహించి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. మండల వారీగా అన్ని కేటగిరీలలో కాంపిటీషన్స్ చేశారా లేదా అనేది చూడాలని, షెడ్యూల్స్ ఏర్పాటు చేసుకుని కాంపిటీషన్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల బదలీల్లో అందరికి అవకాశం కల్పించండి!

### రాష్ట్ర కార్యదర్శి సింగరాజు బాలసుబ్రమణ్యం శాస్త్రి



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ జూన్ 2 :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో బదిలీలతో అందరికి అవకాశం కల్పించాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రపౌరోహితం విభాగం కార్య దర్శి సింగరాజు బాలసుబ్రమణ్యం శాస్త్రి పిలుపు నిచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ సర్వసభ్యసమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఈ అంశాలకు సంబంధించి ఆయన మీడియాకు వివరిస్తూ రాష్ట్రంలో ఎంతో ప్రాశస్త్యం కల్గిన దేవాలయాల్లో ఒక్కొక్క దేవాలయంలో ఒక్కొక్క సంప్రదాయం ఉంటుందన్నారు. అక్కడ పూజా విధానాలు భిన్నంగా ఉంటాయని వివరించారు. అయితే ఆచార వ్యవహారాలకు సంబంధించి అర్చకులు, పరిచారకులను భిన్న సంప్రదాయాలు, సంస్కృ తులతో వారిని బదిలీ చేయటానికి వీలుండదని కానీ దేవాలయాల్లో వేదపారాయణ చేయటానికి నియమింపబడ్డ వారిని ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసేటటువంటి వారికి వర్తించే నియమని బంధనలు వీరికి వర్తింపజేయక పోవటం ఆశ్చర్యకరమన్నారు. ఒక దేవాలయంలో జీతభత్యాలు ఇవ్వలేక మరో దేవాలయానికి బ దిలి చేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ విషయాన్ని ఎందుకు గుర్తించలేక పోవటం ఏమిటని ప్రశ్నించారు. వేదపారాయణ దారులను ఒకే చోట సంవత్సరాల కొద్ది ఉండటంతో కొన్ని అవకతవకలు, అక్రమాలకు పాల్పడుతూ ఆయా దేవాలయాలకు క్షేత్రాలకు కళంకం తెస్తున్నారని. కావున సిఎం, డెవ్యూటీ సిఎం, దేవాదాయశాఖ మంత్రి, స్థానిక నాయకులు పరిశీలించాలన్నారు. వేదపండితులను బదిలీల ఉత్తర్వులను అమలు చేయాలన్నారు.

## శివయ్య సేవలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ / ప్రతినిధి /జూన్ 2 :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ స్వాగతం పలికిన జనసేన నాయకులు.అనంతరం స్వామివారి ప్రత్యేక దర్శనంజరిపించి,తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి కవిత మరియు నాయకులు, కుమార్, మహేష్, చిరంజీవి, సురేష్,లీలాధర్,దండి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి : సీపీఐ





**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి/ జూన్ 2 :** శ్రీకాళహస్తి ఎమ్మార్వో కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపు, అభివృద్ధి పనుల్లో ఎటువంటి పురోగతి లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి విమర్శించారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు భూమితో పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వాహన చట్టాలపై అవగాహన



**శ్రీ కాళహస్తి /పెన్ పవర్/ ప్రతినిధి/ జూన్ 2 :** వాహన చట్టాలపై శ్రీకాళహస్తి ప్రజలకు, యువకులకు టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి మరియు సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపైన మరియు వాహన చట్టాలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు మరియు కేసులు నమోదు చేయడం జరిగింది. మద్యం తాగి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేయడం మరియు కోర్టు ముందు హాజరపరచడం జరిగింది. గతంలో ఆన్లైన్ ద్వారా జరిమానా విధించినటువంటి వాహనదారులు మీసేవ సెంటర్ల ద్వారా కట్టవలెను.

## వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 2 :** తిరుపతి జిల్లా నాయుడుపేట లోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, రాజ్య సభ సభ్యులు తిరుపతి పార్లమెంటరీ అబ్జర్వార్ మేఘా రఘునాథ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం పూర్తి అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేవలం పెన్షన్లను మాత్రమే ప్రజలకు చూపించి సూపర్ సిక్స్ ను గాలికి వదిలేసారని ఇలా కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి రావాలంటే జగన్మోహన్ రెడ్డి ఎప్పుడో ముఖ్యమంత్రి అయ్యే వాళ్లని, మాట చెప్పడం మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డికి తెలియదని ఇలా వెన్నుపోటు పొడవడం చంద్రబాబు నాయుడు కి చెల్లుతుందని ఈ సంవత్సర పాలనలో కూటమి ప్రభుత్వం చేసింది ఏందంటే వైసీపీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం వైసిపి నాయకుల పట్ల విచక్షణారహితంగా ప్రవర్తించడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అందుకే జూన్ 4వ తేదీ వెన్నుపోటు దినంగా రాష్ట్రమంతా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఇందులో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఎన్పిసిఐ లింకేజ్

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్, 02 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం పోస్టల్ బ్యాంకు ఖాతాలకు ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎన్పిసిఐ లింకేజ్ పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం, ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే %+ూబెా% డిపార్ట్మెంట్, పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ సిబ్బంది, అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదును ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ సౌకర్యం కలదని తెలిపారు. అందుకు ఆధార్ సీడింగ్ (ఎన్పిసిఐ మ్యాపింగ్) కానీ వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు ను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# గురుకులం టెండర్స్ ఆహ్వానం

**చిత్తూరు పెన్ పవర్ జూన్ 2:** శ్రీయుత జిల్లా జాయింటు కలెక్టరు మరియు అధ్యక్షులు, జిల్లా కొనుగోలు కమిటీ వారి ఆదేశాను సారము చిత్తూరు జిల్లాలో సదుం, కుప్పం, పెద్ద పంజాణీ, (శంకర రాయలపేట), పులిచర్ల లో నడపబడుతున్న మహాత్మా జ్యోతిబాపులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను వస్తు సామాగ్రి సరఫరాకు అనుభవము కలిగిన వారి నుండి ప్రతి విద్యాలయానికి విడిగా సీల్డ్ టెండర్లు పిలవడం జరిగిందని ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరటిపండ్లు, జామ/ seasonal fruit, కోడిగుడ్లు, పాలు, చికెన్, కూరగాయలు కొనుగోలుకు పూర్తి వివరములు కలిగిన టెండరు ఫారములను టెండరు నందు పాల్గొనదలచిన పాఠశాల యందు జూన్ 3 నుండి జూన్ 9 వరకు అన్ని పనిదినములలో పొందవచ్చునన్నారు. టెండరు ఫారము కొరకు ప్రిన్సిపాల్ ఎంజెపిఏపిబిసిడబ్ల్యూఆర్ స్కూల్, సదుం వారి పేరు మీద ఎస్ బి ఐ, పీలేరు, ఐఎఫ్ఎస్సి కోడ్ SBIN0001491 నందు చెల్లింపు లాగున డ్రాఫ్ట్ ను తీయవలెనని, టెండరు ఫారం ఖరీదు ఫారం రూ .500లని, జూన్ 10 లోపు కన్వీనర్ పాఠశాల, సదుం నందు ఉంచిన టెండర్ బాక్స్ లో టెండర్లను వేయాలన్నారు. టెండర్ బాక్స్ ను జూన్ 10న సా 03.00 గం. లకు సీలు వేయబడునని, తదుపరి వచ్చిన టెండరు ఫారాలు తిరస్కరించబడునని తెలిపారు. సీలు వేయబడున టెండర్లును జూన్ 11 న ఉ .11.00 గం. లకు జిల్లా సంయుక్త కలెక్టరు మరియు కొనుగోలు కమిటీ చైర్మన్ సమక్షములో తెరవబడునని, టెండరుదారులు తప్పనిసరిగా హాజరు కావలెనని, ఏ విధమైన నోటీసు ఏ కారణం లేకుండా ఏ ఒక్క టెండరు మరియు అన్ని టెండర్లు అంగీకరించుటకు, రద్దు చేయుటకు , టెండరు వాయిదా వేయుటకు సంయుక్త కలెక్టరు / చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ కి సర్వ అధికారాలు ఉంటాయని తెలిపారు. ఇంకనూ పూర్తి వివారములకు సంబంధిత పాఠశాల ప్రధానాచార్యులు వారిని సంప్రదించగలరని ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల కన్వీనర్ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలిపారు.


# కడప మేయర్ సురేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు



**కడప పెన్ పవర్ జూన్ 2 :** కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా ఇటీవల కడప నగర మేయర్ కె.సురేష్ బాబుని మేయర్ పదవి నుండి డిస్మిస్ చేయడం జరిగింది. దానిపైన ఆయన న్యాయ పోరాటం చేయగా గౌరవ హైకోర్టు వారి నిషేధంపై స్టే విధించింది. ఈ సందర్భంగా ఆయనను కడప నగరపాలక సంస్థ కార్యాలయం వారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేసిన భాకరాపేట కె.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం

## యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా వివిధ మండలాలలో యోగా శిక్షణా తరగతులు







**వైయస్సార్ కడప పెన్ పవర్, జూన్ 2 :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగా శిక్షకులు పేర్కొన్నారు. సోమవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు.అలాగే వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

## గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**గుత్తి, పెన్ పవర్ జూన్,02 :** పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.గుత్తి పట్టణం, ఆర్ఎస్ రోడ్ లోని వసుధ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి ఆర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జున ,ఆనంద్, అనంతపురం, గుంతకల్ ఆర్డీవోలు కేశవనాయుడు,శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 490 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్దేశించిన గడువు లోపల సకాలంలో పరిష్కరించాలన్నారు.జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల,గ్రామస్థాయి అధికారులు కూడా పి జి ఆర్ ఎస్ అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి అర్జీకి నిర్ణీత గడువు ఉంటుందని ఆ గడువులోపలే అధికారులు సదరు అర్జీలను పరిష్కరించాలన్నారు. తాను క్షేత్ర స్థాయి పర్యటనలకు వచ్చినప్పుడు పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారం కాలేదని ఎవరైనా అర్జీదారుడు తన దృష్టికి తెస్తే సంబంధిత ఉద్యోగిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి అధికారులందరూ అర్జీలను అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు.

ఆ విధానంలో ముందుగా అర్జీ దారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏ ఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్ నందు నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేకపోయారో అధికారులు కూలంకుశంగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మరింత నాణ్యత పెరగాలన్నారు. మండల స్థాయి అధికారులు వివిధ శాఖలకు చెందిన డివిజన్, జిల్లా స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తద్వారా ఇతర శాఖలకు సంబంధించిన అర్జీల ఎండార్స్మెంట్ లో సంబంధిత శాఖల అధికారి పేరుతో పాటు ఫోన్ నెంబర్ ను అర్జీదారునికి ఇచ్చేందుకు వీలుంటుందన్నారు. సమస్యల పరిష్కారంలో వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ఇతర సిబ్బంది ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి తహసిల్దార్లు, ఎంపీడీవోలు పూర్తి సహాయ సహకారాలను అందించాలని అన్నారు. కొన్ని అర్జీలు పరిష్కరించే సమయంలో అర్జీదారుల వంశవృక్షాన్ని గురించి కూడా అధికారులు తెలుసుకొని ఉండాలన్నారు. ఈ సందర్భంగా టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను, పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.టీబి రహిత భారత్ కు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటి సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, ఐ సి డి ఎస్ పి డి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా గుత్తి, పామిడి, యాడికి మండలాల తహశీల్దార్లు, వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

## జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్ 02 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజాకుమారి మాట్లాడుతూ ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు విఐపి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడ పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అధిక సంఖ్యలో నమోదయ్యేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల్లో 400 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని సంబంధిత దరఖాస్తుదారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. జనాభా నిర్వహణలో భాగంగా యువత, చంటి పిల్లల గణనీయ పెంపుదలకు ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రశ్నలన్నిటిని క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు :** బేతంచర్ల మండలం సీతారామపురం గ్రామానికి జి.వెంకటేశ్వర్లు తనకు సర్వే నెం.649/ఎలో మూడు ఎకరాల పొలం ఉందని సదరు పొలాన్ని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన బి.రాజేష్ కుమార్ తనకు గ్రామంలో 1.51 సెంట్ల భూమి ఉందని రీసర్వే చేసిన సమయంలో సదరు భూమిని 1.19 సెంట్లగా చూపడం జరిగిందని, మిగతా భూమిని కూడా రీసర్వే చేయించిన ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ కు చెందిన పి.లక్ష్మీదేవి తన భర్త ఆర్మీలో పనిచేసినందుకు గాను బనగానపల్లెలో సర్వే నెం.157/1లో 3 ఎకరాల భూమి భూమి ఇవ్వడం జరిగిందన్నారు. సదరు భూమిని కొంత మంది అక్రమంగా తమ పేరు మీద వ్రాయించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పెద్దశేష వాహనంపై గోవిందుడి వైభవం దృశ్యమాలిక




















# "ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం విజిట్"



**కడప పెన్ పవర్ జూన్ 2 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహమును మరియు ప్రభుత్వ పరిశీలన గృహమును విజిట్ చేయడం జరిగినది. పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత మరియు భద్రత ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఆహారం మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వేసవిలో పిల్లల విద్యా ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు, పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము మరియు ప్రభుత్వ పరిశీలన గృహము సూపరిండెంట్ వీరయ్య, వైద్యాధికారిణి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 02 :** అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారు లతో సమీక్షించారు. పిజిఆర్ఎస్లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. గూడూరు తహసిల్దార్ లాగిన్లో 5, 6 రోజుల నుండి ఒక అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లాగిన్లో 6 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా ఉన్నాయన్నారు.. లాగిన్లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13 , కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వద్ద ఒక అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పర్యటించండి :**

మండల స్పెషల్ అధికారులు 2 నెలల్లో మండలం లోని అన్ని గ్రామాలను పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎఫ్ పి షాపులు, వసతి గృహాలు, ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంక్ లు శుభ్రత, పారిశుద్ధ్యం, డ్రైనేజ్ క్లీనింగ్, తదితరాలను పరిశీలించి నిర్దేశించిన ప్రొఫార్మాల్లో తనిఖీ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు... వర్షాకాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మాస్టర్ ట్రైనర్ లు మండలాలలో ట్రైనింగ్ ఇచ్చిన వారిని వారి లాగిన్లో మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ జూన్ 02 :** మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియా పై అవగాహన కు సంబంధించిన వాల్ పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియా తో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు. వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.

# టెన్త్ వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమై చర్యలకు ఉపక్రమించింది. తొలిసారిగా, ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ఐదుగురు మూల్యాంకనాధికారులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.ఈసారి %బూజ% పరీక్షల ఫలితాలపై అనేక సందేహాలు తలెత్తడంతో విద్యార్థులు భారీగా రివాల్యుయేషన్, రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 66,363 స్క్రిప్టులపై దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 64,251 రీవాల్యుయేషన్, కాగా 2,112 రీకౌంటింగ్ దరఖాస్తులు ఉన్నాయనేది స్వయంగా విద్యాశాఖ విడుదల గణాంకాలు చెబుతున్నాయి. ఈ స్క్రిప్టులలో 11,175 స్క్రిప్టుల్లో మార్కుల లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే సుమారుగా 18% తేడాలు తేలాయి. మిగతా 55,188 స్క్రిప్టుల్లో ఎటువంటి మార్పులు రాలేదు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ఉదాహరణ మరింత కలకలం రేపింది. ఓ విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో 90కి పైగా మార్కులు సాధించగా, సోషల్ సబ్జెక్టులో కేవలం 23 మార్కులు రావడంతో ఆమె రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసింది. రీవాల్యుయేషన్ ఫలితాలలో అదే సోషల్ సబ్జెక్టులో ఆమెకు 96 మార్కులు వచ్చాయి. ఆమె మొత్తం మార్కులు 575/600గా నమోదయ్యాయి. ఈ విషయం బయటకు రావడంతో, మిగతా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. దీంతో రీవాల్యుయేషన్ కోసం ముందుకు వచ్చారు.

తేలిన లోపాలు %-% విధాన పరమైన వైఫల్యాలు

**రీవాల్యుయేషన్ ప్రక్రియలో గుర్తించిన లోపాలు:**

టోటలింగ్ లోపాలు: మార్కుల మొత్తాన్ని తప్పుగా లెక్కించడం.

ఓఎంఆర్ లో మార్కుల నమోదు లోపం: స్క్రిప్ట్‌లో ఇచ్చిన మార్కులు ఓఎంఆర్ షీట్‌లో తప్పుగా మార్పిడి.

మార్కులు ఇవ్వకపోవడం: కొన్ని సరైన సమాధానాలకు మార్కులు ఇవ్వకపోవడం లేదా శూన్యంగా ఉండిపోవడం.

ఇన్ని లోపాలు ఉన్నా మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు , చీఫ్ ఎగ్జామినర్లు - వాటిని గుర్తించడంలో విఫలమైంది. ఇది వ్యవస్థపై విశ్వాసాన్ని కుదిపేసింది.విద్యాశాఖ ఈ సందర్భాన్ని శిక్షణగా తీసుకుని, ముందుకు ఈ లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. 2026 నుండి నిర్వహించనున్న %బూజ% పరీక్షలలో ఓఎంఆర్ డిజైన్ మార్చడం, మూడు స్థాయిల పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, తప్పుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వంటి చర్యలను తీసుకోవాలని నిర్ణయించింది.

# ఏపీలో బంగారం గనులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు.కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో 'ఏ' కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోట, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ధి


**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్... పది రోజుల్లో విస్తరణ...

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:**
కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచు కోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరు లో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడు తున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు.ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను



తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కళ్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కళ్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద పవన్ కళ్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

**కర్నూలు, జూన్ 2, పెన్ పవర్:**
తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు



రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

**నిండు కుండలా ప్రాజెక్టులు**

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో%ౌ%కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా%ౌ% మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో%ౌ% కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం%ౌ%. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా%ౌ%ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో%ౌ% నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో%ౌ%. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే . 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ సంచలన నిర్ణయం.. వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్!

- ఆస్ట్రేలియాకు రెండు వన్డే ప్రపంచకప్‌లు అందించడంలో మ్యాక్సీ కీలక పాత్ర
- వన్డేల్లో 149 మ్యాచ్‌లలో 3,990 పరుగులు, 77 వికెట్లు పడగొట్టిన ఆల్‌రౌండర్
- శారీరక ఇబ్బందులు, యువతకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- వచ్చే ఏడాది భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్ పై దృష్టిసారించనున్నట్లు వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటింగ్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌ను గెలవడంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. ఆస్ట్రేలియా రెండు సార్లు వన్డే ప్రపంచకప్ (2015, 2023) గెలవడంలో మాక్స్‌వెల్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. 36 ఏళ్ల మాక్స్‌వెల్ ఆగస్టు 2012లో తన వన్డే అరంగేట్రం చేశాడు. తన కెరీర్‌లో మొత్తం 149 వన్డే మ్యాచ్‌లు ఆడి 126.7 స్ట్రైక్ రేట్‌తో 3,990 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 23 అర్ధసెంచరీలు ఉన్నాయి. అలాగే తన ఆఫ్‌స్పిన్ బౌలింగ్‌తోనూ ఆకట్టుకున్న మాక్స్ వెల్... 5.46 ఎకానమీ రేటుతో 77 వికెట్లు పడగొట్టాడు. మాక్స్‌వెల్ తన రిటైర్మెంట్‌పై మాట్లాడుతూ... "కెరీర్ ప్రారంభంలో అనుకోకుండా, చాలా త్వరగా నాకు జట్టులో చోటు దక్కింది. ఆస్ట్రేలియా తరఫున కొన్ని మ్యాచ్‌లు ఆడగలిగినందుకే గర్వపడ్డాను. అప్పుడు అదే గొప్ప విషయంగా భావించాను. ఆ తర్వాత ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. జట్టు నుంచి తొలగించ్‌బడటం, మళ్లీ వెనక్కి రావడం, కొన్ని ప్రపంచకప్‌లలో ఆడటం, గొప్ప జట్లలో భాగం కావడం జరిగాయి" అని తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నాడు. 2023 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మాక్స్‌వెల్ ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. తీవ్రమైన కండరాల నొప్పితో బాధపడుతూనే, 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ఆస్ట్రేలియాను ఆదుకున్నాడు. 128 బంతుల్లో అజేయంగా 201 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. వన్డే క్రికెట్‌లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం, దానికి తోడు కాలి గాయం కూడా తన ప్రదర్శనపై ప్రభావం చూపుతోందని మాక్స్‌వెల్ వివరించాడు. 2027 ప్రపంచకప్ వరకు తాను ఆడలేనని భావించినట్లు తెలిపాడు. "నా శరీరం స్పందిస్తున్న తీరు చూస్తుంటే జట్టును నిరాశపరుస్తున్నట్లు అనిపించింది. దీనిపై జార్జ్ బెయిలీతో సుదీర్ఘంగా చర్చించాను. భవిష్యత్తు ప్రణాళికలపై ఆయన అభిప్రాయం అడిగాను" అని మాక్స్‌వెల్ 'ఫైనల్ వర్డ్ పాడ్‌కాస్ట్'లో చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ... "2027 ప్రపంచకప్ గురించి మేం మాట్లాడుకున్నాం. 'ఆ టోర్నీ వరకు నేను ఆడగలనని అనుకోవడం లేదు. నా స్థానంలో కొత్త ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, వారిని ఆ స్థానానికి సిద్ధం చేయాల్సిన సమయం ఇది' అని ఆయనతో చెప్పాను. ఆ స్థానంలో కుదురుకోవడానికి వారికి తగినంత సమయం దొరుకుతుందని ఆశిస్తున్నా. నేను ఇంకా ఆడగలనని భావిస్తున్నంత కాలం నా స్థానాన్ని వదులుకోకూడదని ఎప్పుడూ అనుకునేవాడిని. కేవలం కొన్ని సిరీస్‌ల కోసం స్వార్థపూరితంగా జట్టులో కొనసాగాలని అనుకోలేదు" అని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా సెలెక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ మాట్లాడుతూ... "వన్డే క్రికెట్ చరిత్రలో అత్యంత డైనమిక్ ఆటగాళ్లలో మాక్స్‌వెల్ ఒకడు. రెండు వన్డే ప్రపంచకప్ విజయాల్లో ఆయనది కీలక పాత్ర. ఆయన సహజ ప్రతిభ, నైపుణ్యం అసాధారణమైనవి. ఫీల్డింగ్‌లో ఆయన చురుకుదనం, బౌలింగ్‌లో అద్భుతమైన సామర్థ్యం జట్టుకు బాగా ఉపయోగపడ్డాయి.

# ఓ వైపు కోపం.. మరోవైపు బాధ: ఓటమి తర్వాత తల పట్టుకొని తీవ్ర నిరాశలో నీతా అంబానీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో ముంబై ఇండియన్స్ కు పంజాబ్ కింగ్స్ బిగ్ షాక్ ఇచ్చింది. ఆదివారం (జూన్ 1) జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్ లో పంజాబ్ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై మొదట బ్యాటింగ్ చేసి 203 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్యం 204 పరుగులు కావడంతో విజయంపై ముంబై ధీమాగా ఉంది. ఆ జట్టు ఓనర్ నీతా అంబానీ జట్టు గెలుస్తుందని చాలా కాన్ఫిడెంట్ గా కనిపించింది. ఊహించినట్టుగానే పంజాబ్ ఇన్నింగ్స్ నెమ్మదిగా ప్రారంభమైంది. ఛేజింగ్ లో ప్రభ్ సిమ్రాన్ సింగ్ 6 పరుగులకే ఔట్ కావడంతో పంజాబ్ ఆశలు సన్నగిల్లాయి. అయితే జోష్ ఇంగ్లిస్ బుమ్రా ఓవర్లో 20 పరుగులు బాదడంతో స్కోర్ వేగం అమాంతం దూసుకెళ్లింది. ఇంగ్లిష్ ఔటైన తర్వాత వధేరా, అయ్యర్ పంజాబ్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ దశలో హార్దిక్ పాండ్య వేసిన బంతిని వధేరా ఫైన్ లెగ్ లో ఆడాడు. టైమింగ్ కుదరకపోవడంతో బౌండరీ దగ్గర ఉన్న బోల్ట్ దగ్గరకు క్యాచ్ వెళ్ళింది. అయితే బోల్ట్ క్యాచ్ మిస్ చేయడంతో వధేరా బతికిపోయాడు. ఈ దశలో నీతా అంబానీ చూపించిన రియాక్షన్స్ వైరల్ అవుతున్నాయి. 60 ఏళ్ల అంబానీ తల వెనక్కి వంచి, కళ్ళు మూసుకుని, నుదిటిపై చేయి వేసుకుని కనిపించింది. మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె షాక్ లో ఉంచి బయటకు రాలేకపోయింది. అంతేకాదు మ్యాచ్ చేజారుతున్న సమయంలో కోపంతో రగిలిపోయింది. ఛేజింగ్ సమయంలో నీతా అంబానీ ఇచ్చిన రియాక్షన్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఖచ్చితంగా గెలుస్తుందన్న మ్యాచ్ లో ఓడిపోవడంతో ఆమె తీవ్ర నిరాశతో కృంగిపోయింది. గుజరాత్ తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గెలిచిన తర్వాత ఆరేళ్ళు చూపిస్తూ ఆరోసారి టైటిల్ కొడుతున్నామని సంకేతాలు ఇచ్చిన ఆమెకు పంజాబ్ కోలుకోలేని దెబ్బ కొట్టింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఆదివారం జరిగిన క్వాలిఫయర్%-%2లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడిన ముంబై 20 ఓవర్లలో 203/6 స్కోరు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 19 ఓవర్లలో 207/5 స్కోరు చేసి గెలిచింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. టార్గెట్ ఛేజింగ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (41 బాల్స్‌లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) దుమ్మురేపడంతో.. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ రెండోసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది.

# నేడు ఐపీఎల్ 2025 మెగా ఫైనల్.. రిజర్వ్ డే కూడా రద్దయితే విజేత ఎవరంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 తుది సమరానికి చేరుకుంది. రెండు నెలలకు పైగా అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ మంగళవారం (జూన్ 3) తో ఎండ్ కార్డు పడుతుంది. ఈ సీజన్ లో అత్యద్భుతంగా ఆడిన పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు టైటిల్ కోసం అమీతుమీ తేల్చుకోనున్నారు. ఎవరు గెలిచినా వారికి ఇదే తొలి ఐపీఎల్ టైటిల్. దీంతో ఈ సారి రెండు జట్లు ఎలాగైనా ఐపీఎల్ టైటిల్ కొట్టాలని గట్టి పట్టుదలతో ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో పంజాబ్ ను చిత్తు చేసి ఆర్సీబీ ఫైనల్ చేరుకుంది. ఆదివారం (జూన్ 1) జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై ఘన విజయం సాధించి పంజాబ్ కింగ్స్ ఫైనల్లో అడుగుపెట్టింది.

**ఫైనల్ మ్యాచ్ కు రిజర్వ్ డే:**

ఐపీఎల్ 2025 ఫైనల్ కు రిజర్వ్ డే ఉంది. వర్షం కారణంగా జూన్ 3 న మ్యాచ్ జరగడం సాధ్యం కాకపోతే బుధవారం (జూన్ 4) మ్యాచ్ ను నిర్వహిస్తారు. రిజర్వ్ డే (జూన్ 4) కూడా వర్షం కారణంగా రద్దయితే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఈ సీజన్ లో పంజాబ్ 19 పాయింట్లతో టేబుల్ టాపర్ గా ఉంది. మరోవైపు 19 పాయింట్లతో ఆర్సీబీ రెండో స్థానంలో నిలిచింది. నెట్ రన్ రేట్ పంజాబ్ కు మెరుగ్గా ఉండడంతో పంజాబ్ కు అగ్రస్థానం దక్కింది. జూన్ 4 న మ్యాచ్ జరిపేందుకు 12 గంటల వరకు ఎదురు చూస్తారు. వర్షం తగ్గితే 5 ఓవర్ల చొప్పున మ్యాచ్ నిర్వహిస్తారు. 1:00 గంటలకు వర్షం తగ్గితే విజేత కోసం సూపర్ ఓవర్ నిర్వహిస్తారు.

**ఫైనల్ కు వర్షం ముప్పు లేదు**

ఐపీఎల్ 2025 ఫైనల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆదివారం (జూన్ 1) అహ్మదాబాద్ లో అడుగుపెట్టింది. మూడు గంటల పాటు ప్రాక్టీస్ చేసినట్టు సమాచారం. ఇక పంజాబ్ ప్రస్తుతం అహ్మదాబాద్ లోనే ఉంది. క్వాలిఫయర్ 2 కు వర్షం పడడంతో ఫైనల్ కు వర్షం పడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. అయితే వాతావరణ సమాచార ప్రకారం ఫైనల్ జరిగే రోజు మ్యాచ్ కు ఎలాంటి వర్షం ముప్పు లేనట్టు తెలుస్తుంది.

# రెండు భారీ టార్గెట్స్ తో శర్వానంద్..!

యువ హీరో శర్వానంద్ మనమే తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి ఈసారి ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతున్నాడు. అందులో ఒకటి మళ్లీ తన మార్క్ ఎంటర్టైనర్ ప్రాజెక్ట్ తో వస్తుండగా మరొకటి మాస్ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ హీరోగా శ్రీవిషు?తో సామజవరగమన తో హిట్ అందుకున్న డైరెక్టర్ రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో వస్తున్న సినిమా నారి నారి నడుమ మురారి. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్యలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆడియన్స్ ని అలరించింది. ఇక దీనితో పాటు శర్వానంద్ సంపత్ నంది కాంబినేషన్ లో భోగి అనే సినిమా వస్తుంది. ఈ సినిమా మాస్ యాక్షన్ మూవీగా రాబోతుంది. సంపత్ నంది ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ చేస్తున్న ప్రాజెక్ట్ కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఈమధ్యనే రిలీజైన భోగి ఫస్ట్ గ్లింప్స్ తోనే అదుర్స్ అనిపించారు. శర్వానంద్ ఈ రెండు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టాడని తెలుస్తుంది. యువ హీరోలంతా కూడా హిట్లు సూపర్ హిట్లతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్న ఈ టైం లో సినిమాలు సక్సెస్ చేసుకోలేక వెనకపడ్డాడు శర్వానంద్. అందుకే రాబోతున్న సినిమాల విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. రామ్ అబ్బరాజు ఆల్రెడీ హిట్ కొట్టి ఆడియన్స్ పల్స్ పట్టేశాడు కాబట్టి అతనితో చేస్తున్న నారి నారి నడుమ మురారి సినిమా ఆడియన్స్ కి మంచి ఎంటర్టైన్మెంట్ అందించేలా ఉంటుందని చెప్పొచ్చు. మరోపక్క సంపత్ నంది సినిమా కూడా పవర్ ఫుల్ టైటిల్ మంచి నేపథ్యంతో రాబోతుందని తెలుస్తుంది. సో ఈ రెండు సినిమాలతో శర్వానంద్ మంచి కంబ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. నారి నారి నడుమ మురారి ఫ్యామిలీస్ మెచ్చేలా ఉంటుందని తెలుస్తుండగా సంపత్ నంది తో చేస్తున్న భోగి మాత్రం మాస్ మసాలా బొమ్మగా వస్తుంది. మరి శర్వానంద్ లోని మాస్ ని సంపత్ నంది ఎలా వాడుకున్నాడు అన్నది సినిమా వస్తేనే చెప్పగలం. ఈ రెండిటితో పాటు శర్వానంద్ ఒక రైడర్ బ్యాక్ డ్రాప్ మూవీ కూడా చేస్తున్నాడని తెలిసిందే. లూజర్ ఫేమ్ అభిలాష్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ, ప్రమోద్ ఈ మూవీని నిర్మించనున్నారు.



హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది





కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వక నివాళి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com